## 6వ నమూనా దరఖాస్తును భర్తీ చేయడానికి మార్గదర్శక సూత్రాలు - సాధారణ సూచనలు

**6వ నమూనాను ఎవరు దాఖలు చేయవచ్చును.**

1. సవరిస్తున్నటువంటి ఓటర్ల జాబితాను పురస్కరించుకొని ఆ సంవత్సరం జనవరి 1వ తేదీన 18 సంవత్సరాలు లేదా అంతకుమించిన వయస్సు కలిగినట్టి మొదటిసారి దరఖాస్తుచేసుకొనే వ్యక్తి.
2. ఇప్పటికే ఆయన / ఆమె రిజిష్టరు చేసుకున్నట్టి నియోజకవర్గం ఆవల ఆయన/ఆమె సాధారణ నివాసాన్ని మారుస్తున్నట్టి వ్యక్తి.

**6వ నమూనాను ఎప్పుడు దాఖలు చేయవచ్చును.**

1. నియోజక వర్గం ఓటర్ల జాబితా ముసాయిదా ప్రకటన తర్వాత దరఖాస్తును సమర్పించవచ్చును. ఇందుకోసం నిర్దేశించిన నిర్ధిష్ట రోజులలోపే దరఖాస్తును సమర్పించాలి. సవరణ కార్యక్రమాలు ప్రకటించినపుడు ఈ కాలపరిమితి గురించి తగు రీతిగా ప్రచారం చేయబడుతుంది.
2. దరఖాస్తుదారు కేవలం ఒక దరఖాస్తు ప్రతిని మాత్రమే సమర్పించాలి.
3. తుది ఓటర్ల జాబితాలో ఏదేని పేరును చేర్చవలసిందిగా కోరుతూ, సవరణ కార్యక్రమం జరగని సమయంలో కూడా సంవత్సరం అంతటా దరఖాస్తును చేసుకోవచ్చును. సవరణ జరగని కాలంలో దరఖాస్తును రెండు ప్రతులలో సమర్పించాలి.

**6వ నమూనాను ఎక్కడ దాఖలు చేయవచ్చును.**

1. సవరణ కాలంలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించిన ప్రకటిత ప్రాంతాలవద్ద (చాలామట్టుకు పోలింగ్ స్టేషన్ ప్రాంతాలు), అలాగే నియోజకవర్గం యొక్క ఓటరు నమోదు అధికారి, సహాయ ఓటరు నమోదు అధికారి సమక్షంలో దరఖాస్తును దాఖలు చేయవచ్చును.
2. సవరణ జరగని కాలంలో సంవత్సరంలోని మిగిలిన కాలంలో దరఖాస్తును ఓటరు నమోదు అధికారి వద్ద మాత్రమే దాఖలు చేయాలి.

**6వ నమూనాను ఎలా భర్తీ చేయాలి.**

1. మీరు రిజిస్ట్రేషను చేయదలుస్తున్న నియోజకవర్గం యొక్క ఓటరు నమోదు అధికారికి దరఖాస్తును సమర్పించాలి. ఖాళీ ప్రదేశంలో నియోజకవర్గం పేరును తెలియజేయాలి.

**2. పేరు : (లిఖితపూర్వక రుజువుతో)**

ఓటర్ల జాబితాలో, ఓటర్ల ఫోటో గుర్తింపుకార్డు (ఇపిఐసి)లో ముద్రించవలసిన పేరును తెలియజేయాలి. మొదటి గడిలో ఇంటిపేరు కాకుండా పూర్తి పేరును రాయాలి. ఇంటి పేరును రెండవ గడిలో రాయాలి. మీకు ఇంటిపేరు లేని సందర్భంలో మీ పేరును వ్రాయండి. ఓటరు పేరు లేదా ఇంటిపేరులో భాగంలో కులం పేరును వాడినపుడు మినహా కులాన్ని తెలియజేయనవసరం లేదు. శ్రీ, కుమారి, శ్రీమతి, ఖాన్, బేగం, పండిట్ వంటి గౌరవవాచకాలను తెలియజేయరాదు.

**3. వయస్సు : (లిఖితపూర్వక రుజువుతో)**

ఓటర్ల జాబితా సవరణను పురస్కరించుకొని ఆ సంవత్సరం యొక్క జనవరి 1వ తేదీ నాటికి దరఖాస్తుదారునికి 18 లేక అంతకుమించిన వయస్సు ఉండాలి. వయస్సును సంవత్సరాలు, నెలల్లో తెలియజేయాలి.

ఉదా : 1-1-1991 తేదీన లేక అంతకుముందు పుట్టిన ఒక వ్యక్తి 1-1-2009 తేది నుండి జరిగే సవరణను పురస్కరించుకొని ఓటర్ల జాబితాలో చేర్చడానికి అర్హత కలిగివుంటారు. 2-1-1991 తేదీన లేదా అటు పిమ్మట 1-1-1992 వరకు పుట్టిన వ్యక్తులు 1-1-2010 తేదీ తదుపరి సవరణ సందర్భంగా అర్హులైవుంటారు.

**4. లింగం :**

ఇందుకోసం ఉద్దేశించిన స్థలంలో అంటే మహిళ/పురుషుడు అని పూర్తిగా వ్రాయండి. నపుంసకులు ఈ రెండింటిలో ఏదేని ఒక అభిమతాన్ని ఎంచుకోవాలి.

**5. పుట్టిన తేది (లిఖితపూర్వక రుజువుతో)**

తేది, నెల, సంవత్సరం కోసం నిర్దేశించిన స్థలంలో పుట్టిన తేదీని అంకెలలో వ్రాయండి.

పుట్టిన తేదీ రుజువుకు ఈ క్రింది వాటిని జతచేయాలి.

i) ఒక మున్సిపల్ అధికార వర్గం లేదా జనన మరణాల రిజిస్ట్రార్ జిల్లా కార్యాలయం వారు జారీచేసిన పుట్టిన తేదీ ధృవపత్రం లేదా బాప్టిజమ్ సర్టిఫికెట్ లేదా

ii) దరఖాస్తుదారు చివరిగా హాజరయిన పాఠశాల (ప్రభుత్వం / రికగ్నైజ్డ్) నుండి లేదా గుర్తింపు పొందిన ఏదేని ఇతర విద్యా సంస్థల నుండి జారీచేయబడిన బర్త్ సర్టిఫికెట్ లేదా

iii) పదవతరగతి లేదా ఆ పైన ఉత్తీర్ణులైన ఎవరైనా వ్యక్తి, పదవతరగతి మార్కుల జాబితాలో పుట్టిన తేదీ పొందుపరచినట్లయితే, అట్టి జాబితా యొక్క నకలును పుట్టిన తేదీ రుజువుకై సమర్పించాలి లేదా

iv) పుట్టిన తేదీ పొందుపరచిన 8వ తరగతి మార్కుల జాబితా లేదా

v) పుట్టిన తేదీ పొందుపరచిన 5వ తరగతి మార్కుల జాబితా లేదా

vi) 10వ తరగతి లోపు చదవని ఎవరైనా వ్యక్తులు, తల్లిదండ్రులలో ఎవరేని ఒకరు అనుబంధం-1లో (అభ్యర్థన మేరకు నమోదు అధికారి ఇస్తారు) ఇచ్చిన నిర్ధిష్ట నమూనాలో ఒక ప్రకటనను జతచేయాలి. (తల్లిదండ్రులలో ఒకరు వయస్సుకు సంబంధించిన ప్రకటన ఇచ్చిన సందర్భంలో, బూత్ లెవెల్ అధికారి / ఓటర్ల నమోదు అధికారి / సహాయ ఓటర్ల నమోదు అధికారి ముందు వెరిఫికేషన్ కొరకు దరఖాస్తుదారు స్వయంగా హాజరు కావాలి), లేదా

vii) పదవ తరగతి వరకు చదవని మరియు తల్లిదండ్రులిద్దరూ సజీవంగా లేని వ్యక్తులు, సదరు గ్రామ పంచాయితీ సర్పంచ్ లేదా మునిసిపల్ కార్పోరేషన్ / మునిసిపల్ కమిటీ సభ్యులు జారీచేసిన వయస్సును ధృవీకరించే సర్టిఫికెట్.

viii) భారత పాస్‌పోర్టు

ix) పాన్ కార్డు

x) డ్రైవింగ్ లెసెన్సు

xi) యు.ఐ.డీ.ఎ.ఐ. వారిచే జారీచేయబడిన ఆధార్ లేఖ

**గమనిక** : 18 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దరఖాస్తుదారులు మాత్రమే వయస్సుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను సమర్పించాలి. మిగిలిన సందర్భంలో దరఖాస్తుదారు ఇచ్చిన వయస్సుకు సంబంధించిన ప్రకటననే వయస్సు రుజువుగా తీసుకోబడుతుంది.

**6. పుట్టిన స్థలం :**

భారతదేశంలో పుట్టినట్లయితే గ్రామం / పట్టణం / జిల్లా / రాష్ట్రం వంటి వాటి పేర్లను తెలియజేయండి.

**7. బంధువుల పేరు :**

దరఖాస్తుదారు అవివాహిత మహిళ అయితే తండ్రి / తల్లి పేరును తెలియజేయాలి. దరఖాస్తుదారు వివాహిత మహిళ అయిన సందర్భంలో భర్త పేరును తెలియజేయాలి. ఈ గడిలో వర్తించని వాటిని కొట్టివేయండి.

**8. సాధారణ నివాస ప్రాంతం :**

మీరు సాధారణంగా నివాసముంటున్న మరియు ఆ నివాసం క్రింద రిజిస్టర్ కాదలచుకున్నవారు ఆ నివాసం యొక్క పిన్‌కోడ్‌తో సహా పూర్తి చిరునామాను తెలియజేయండి.

మీరు సాదారణ నివాస రుజువు కోసం ఈ క్రింది వాటిని జతచేయండి.

i) బ్యాంకు / కిసాను / పోస్టాఫీసు ప్రస్తుత పాసు పుస్తకం లేదా

ii) దరఖాస్తుదారుని రేషన్ కార్డు / పాస్‌పోర్టు / డ్రైవింగ్ లైసెన్స్ / దాఖలు చేసిన ఇన్‌కంటాక్స్ రిటర్ను లేదా అసెస్‌మెంట్ ఆర్డరు లేదా

iii) అడ్రస్ కోసం దరఖాస్తుదారు పేరుమీద లేదా ఆయన / ఆమె తల్లి / తండ్రి వంటి బంధువుల పేరుమీద వున్న ఇటీవలి నీటి / టెలిఫోను / ఎలక్ట్రిసిటీ / గ్యాస్ కనెక్షను బిల్లు, లేదా.

iv) తెలియజేసిన అడ్రసులో దరఖాస్తుదారుని పేరు మీద అందిన / బట్వాడా యిచ్చిన పోస్టల్ శాఖ పోస్టులు

**గమనిక** : ఇల్లు లేని వ్యక్తుల విషయంలో, బూత్ లెవెల్ అధికారి దరఖాస్తుదారు ఫారం 6లో ఇచ్చిన చిరునామాను, సదరు వ్యక్తి ఆ చిరునామాలో నిజంగా నిద్రిస్తున్నాడో లేదో తెలుసుకొనుటకు రాత్రి సమయంలో సందర్శిస్తారు. సదరు ఇల్లు లేని వ్యక్తి నిజంగా ఆ చిరునామాలో నిద్రిస్తున్నట్లు బూత్ లెవెల్ అధికారి పరిశీలనలో వెల్లడయితే, నివాస రుజువుకొరకు ఎట్టి ధృవపత్రములు అవసరం లేదు. బూత్ లెవెల్ అధికారి తప్పనిసరిగా ఒకసారి కన్నా ఎక్కువ రాత్రులు ఆ చిరునామాలో పరిశీలన కొరకు సందర్శించాలి.

**9. ఓటర్ల జాబితాలో ఇప్పటికే చేర్చిన కుటుంబ సభ్యుల వివరములు :**

నియోజకవర్గంలోని ప్రస్తుత ఓటర్ల జాబితాలో చేర్చినట్టి మీ కుటుంబ సభ్యులు అంటే తండ్రి / తల్లి / సోదరి / భార్య / భర్త పేరు, ఇతర వివరములను వ్రాయండి. ఇతర బంధువులు అంటే మామ / బాబాయ్ / అత్త / చిన్నమ్మ, పెదనాన్న కుమారులు / కుమార్తెలు వంటి వారి పేర్లను తెలియజేయరాదు.

**10. ధృవీకరణ :**

తెలియజేసిన చిరునామాలో ఏ తేది నుండి నివాసముంటున్నారో తెలియజేయండి. ఖచ్చితమైన తేదీ గుర్తులేని సందర్భంలో నెల, సంవత్సరమును తెలియజేయండి.

ఏదేని ఇతర నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో మీ పేరును ఇప్పటికే చేర్చినట్లయితే గత చిరునామాను పిన్‌కోడ్‌తో సహా స్పష్టంగా వ్రాయండి.

ఎన్నికల కమీషన్ జారీచేసిన ఫోటో గుర్తింపుకార్డు మీకు ఉన్నట్లయితే ఆ కార్డు నంబరును (ముందు భాగంలో ముద్రించిన) తెలియజేయండి. కార్డు జారీ చేసిన తేది (వెనుక భాగంలో ముద్రించిన) వివరాన్ని అందుకోసం నిర్దేశించిన గడిలో తెలియజేయండి. ఇరువైపులా స్వంతంగా ధృవీకరించిన కార్డు ఫోటో కాపీని జతచేయండి.

**ఇతరములు :**

చాలాచోట్ల ఓటర్ల జాబితాలో ఓటరు ఫోటోగ్రాపును ముద్రించడం జరుగుతున్నది. దరఖాస్తుతోపాటు ఇటీవల తీయించుకున్న కలర్ పాస్‌పోర్టు సైజ్ ఫోటోగ్రాఫ్‌ను సమర్పించే అవకాశం మీకు ఉంటుంది. అవసరమయితే ఓటరు జాబితాలో మీ ఫోటోను ప్రింట్ చేయడానికి గుర్తింపుకార్డును జారీచేయడానికి మీ ఫోటోను వినియోగించుకోవడమవుతుంది.

రశీదు, సమాచార భాగాలలో దయచేసి మీ పూర్తి పేరు, చిరునామా వ్రాయండి. మీకు ఇష్టమైతే, దయచేసి మీ మొబైల్ నెంబరు, ఇ-మెయిల్ ఐ.డి.లను నమూనాలో వ్రాయండి. వీటిని ఇచ్చినట్లయితే అవసరమైనపుడు దరఖాస్తుదారునితో ఓటరు నమోదు అధికారి సంప్రదించడానికి వాటిని ఉపయోగించవచ్చును.

## GUIDELINES FOR FILLING UP THE APPLICATION FORM-6

### General Instructions

**Who can file Form-6**

1. First time applicant on attaining age of 18years or more on the first day of January of the year with reference to which the electoral roll is being revised.
2. Person shifting his / her place of ordinary residence outside the constituency in which he / she is already registered.

**When Form-6 can be filed**

1. The application can be filed after draft publication of electoral roll of the constituency. The application is to be filed within the specific days provided for the purpose. Due publicity is given about the above period when the revision programme is announced.
2. Only one copy of the application is to be filed.
3. Application for inclusion of name can be filed through out the year even when the revision programme is not going on. During non-revision period, application must be filed in duplicate.

**Where to file Form-6**

1. During revision period, the application can be filed at the designated locations where the draft electoral roll is displayed (mostly polling station locations) as well as the Electoral Registration Officer and Assistant Electoral Registration Officer of the constituency.
2. During other period of the year when revision programme is not going on, the application can be filed only with the Electoral Registration Officer.

**How to Fill the Form-6**

1. The application should be addressed to the Electoral Registration Officer of the constituency in which you seek registration. The name of the constituency should be mentioned in the blank space.
2. Name (With Documentary Proof)

   The name as it should appear in the electoral roll and Electors Photo Identity Card (EPIC) should be furnished. The full name except the surname should be written in the first box and surname should be written in the second box. In case you do not have a surname, just write the given name. Caste should not be mentioned except where the caste name is used as part of the elector's name or a surname. Honorific appellations like Shri, Smt. Kumari, Khan, Begum, Pandit etc. should not be mentioned.
3. Age (With Documentary Proof)

   The age of the applicant should be eighteen or more on 1st January of the year with reference to which the electoral roll is being revised. The age should be indicated in years and months.

   e.g. A person born on or upto 1/1/1991 will be eligible for inclusion in the electoral roll which is being revised with reference to 1/1/2009. Persons born on 2/1/1991 or thereafter upto 1/1/1992 shall be eligible for inclusion during the next revision with reference to 1/1/2010.
4. Sex

   Write your sex in full in the space provided e.g. Male / Female. Eunuchs have to choose from one of these options.
5. Date of Birth (With Documentary Proof)

   Fill up the date of birth in figures in the space provided in dd/mm/yyyy.

   Proof of date of birth to be attached are as under:

   i) Birth certificate issued by a Municipal Authorities or district office of the Registrar of Births & Deaths or Baptism certificate; or
   ii) Birth certificate from the school (Govt. / Recognised) last attended by the applicant or any other recognised educational institution; or
   iii) If a person is class 10 or more pass, he should give a copy of the marksheet of class 10 , if it contains date of birth as a proof of date of birth; or
   iv) Marksheet of class 8 if it contains date of birth; or
   v) Marksheet of class 5 if it contains date of birth; or
   vi) A declaration in prescribed format given in Annexure-1 (made available on demand by registration authorities) made by either of his parents if the person is not educated till class 10 (In those cases where parental declaration is given as proof of age, the applicant will have to be present himself for verification before BLO/ERO/AERO); or
   vii) A certificate of his age given by a sarpanch of the concerned Gram Panchayat or by a member of the concerned Municipal Corporation / Municipal Committee, in case the person is not educated till class 10 and both the parents are not alive.
   viii) Indian Passport
   ix) PAN Card
   x) Driving License
   xi) Aadhar Letter issued by UIDAI

   **Note: Documentary proof of age will be required only in those cases, where age of the applicant is between 18 and 21 years. In all other cases declaration of his age by the applicant will be taken as proof of age.**
6. Place of Birth

   In case born in India, please mention name of place like Village / Town, District, State.
7. Relation's Name:

   In case of unmarried female applicant, name of Father / Mother is to be mentioned. In case of married female applicant, name of Husband is to be mentioned. Strike out the inapplicable options in the column.
8. Place of Ordinary Residence

   Fill up the full and complete postal address including PIN code where you are ordinarily residing and want to get registered, in the space provided.

   Proof of ordinary residence to be attached are as under:

   i) Bank / Kisan / Post Office current Pass Book, or
   ii) Applicant's Ration Card / Passport / Driving License / Income Tax Return filed or Assessment Order, or
   iii) Latest Water / Telephone / Electricity / Gas Connection Bill for that address, either in the name of the applicant or that of his / her immediate relation like parents etc., or
   iv) Postal department's posts received / delivered in the applicant's name at the given address.

   **NOTE: In case of homeless persons, the BLO will visit the address given in Form 6 at night to ascertain that the homeless person actually sleeps at the place which is given as his address in Form 6. If the BLO is able to verify that the homeless person actually sleeps at that place, no documentary proof of place of residence shall be necessary.BLO must visit for more than one night for such verification.**.
9. Details of Family Members Already Included in the Electoral Roll

   Please fill up name and other particulars of immediate family members i.e. Father / Mother / Brother / Sister / Spouse included in the current electoral roll of the constituency. Name of any other relation like uncle, aunt, cousin brother / sisters etc. not to be mentioned.
10. Declaration

    Please indicate date from which you are residing in the given address. In case the exact date is not known, fill-up month and year.

    If your name is already included in the electoral roll of any other constituency, please write legibly the full previous address with PIN code.

    If you already have been issued with a Photo Identity Card by the Election Commission, please mention the card number (printed on the front side) and date of issue (printed on the back side) of the card in the space provided. Please attach a self-attested photocopy of both sides of the card.

***Miscellaneous***

In many places the photograph of the elector is also printed in the electoral roll. You have the option to submit one recent coloured passport-size photograph alongwith the form. The photograph will be used to print your image in the electoral roll and issue of identity card, if required.

Please also give your full name and address on the acknowledgement and intimation portions.

Please give your mobile number and E-mail I.D in the Form , which is optional , as the same ,if given, may be used by the Electoral Registration Officer for further communication with the applicant whenever required.